క్లుప్తంగా

100 కిలోల లడ్డూల సమర్పణ



అయినవిల్లిలో భక్తులకు అన్నమయ్య లడ్డూల పంపిణీ

అమలాపురం టౌన్: అయినవిల్లి సిద్ధి వినాయక దేవస్థానానికి అమలాపురానికి చెందిన గణపతి స్వీట్స్ గ్రూప్ దుకాణాల యాజమాని దివంగత మద్దూరి రాజు జ్ఞాపకార్థం ఆయన కుటుంబ సభ్యులు 100 కిలోల అన్నమయ్య లడ్డూలను మంగళవారం సమర్పించారు. వీటిని స్వామి సన్నిధిలో ఉంచి, అనంతరం భక్తులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గణపతి స్వీట్స్ గ్రూప్ ప్రతినిధులు మద్దూరి నాని, నల్లా చిట్టిబాబు, నల్లా మల్లిబాబు, మద్దూరి రాంబాబు, అడబాల బాలు, చిక్కాల అజయ్ పాల్గొన్నారు.

గణపతి లడ్డూ వేలం



వేలంలో లడ్డూను దక్కించుకున్న ప్రసాదరాజు

అల్లవరం: వినాయక చవితి సందర్భంగా సామంతకుర్రులోని సాయి లక్ష్మీ గణపతి ఆలయంలో స్వామికి సమర్పించిన లడ్డూకు మంగళవారం వేలం నిర్వహించారు. గ్రామానికి చెందిన కంకిపాటి ప్రసాద రాజు రూ. 19 వేలకు లడ్డూను దక్కించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

12న విలేజ్ అసిస్టెంట్ రాత పరీక్ష

యానాం: పుదుచ్చేరి, యానాం, మాహే, కారైకల్ రీజియన్లలో ఖాళీగా ఉన్న రెవెన్యూ అండ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ శాఖ పరిధిలోని విలేజ్ అసిస్టెంట్ అండ్ మల్టీ టాస్కింగ్ స్టాఫ్ (లీగల్ మెట్రోలజీ) ఉద్యోగాల రాత పరీక్షను ఈ నెల 12వ తేదీన నిర్వహించనున్నారు. ఈ విషయాన్ని మంగళవారం పుదుచ్చేరి ఎగ్జామినేషన్ అథారిటీ చీఫ్ సెక్రటరీయేట్ మెంబర్ సెక్రటరీ వి.జయశంకర్ తెలిపారు. యానాం అభ్యర్థులకు యానాంలో నిర్దేశించిన కేంద్రాల్లో నిర్వహిస్తామన్నారు. హాలు టిక్కెట్లు, ఇతర వివరాలకు రిక్రూట్‌మెంట్.పివై.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్‌ను సందర్శించాలని కోరారు.

విద్యుత్‌కు నేడు అంతరాయం

ఐ.పోలవరం: మండలం పరిధిలో విద్యుత్ లైన్ల ఏర్పాటు పనుల నేపథ్యంలో ఐ.పోలవరం సబ్ స్టేషన్ పరిధిలోని పలు గ్రామాలకు బుధవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఈఈ కె.రాంబాబు తెలిపారు. ఐ.పోలవరం, జి.మూలపొలం ఏటిగట్టు, తిల్లకుప్ప, కేశనకుర్రు, కేశనకుర్రుపాలెం ఆక్వా చెరువులకు, గుత్తినదీవి ఆర్‌డబ్ల్యూఎస్ పంపు హౌస్‌లకు, టి.కొత్తపల్లి, దుప్పిలంక, గ్రామాలకు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు విద్యుత్ ఉండదన్నారు.

హెచ్‌ఎం ప్రభాకరరావుకు అవార్డు



యానాం: పుదుచ్చేరి విద్యామంత్రి రీజినల్ అవార్డు 2025కు యానాం రాజీవ్‌గాంధీ ప్రభుత్వ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు కమిడి ప్రభాకరరావు ఎంపికయ్యారు. ఈ మేరకు పుదుచ్చేరి విద్యాశాఖ వివిధ అవార్డులకు ఎంపికైన ఉపాధ్యాయుల జాబితాను విడుదల చేసింది. ప్రభాకరరావు సుమారు 30 ఏళ్ల పాటు నియోజకవర్గ పరిధిలోని వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయుడిగా, ఎస్ఎస్ఏ ఏడీపీసీగా సేవలు అందించారు. కాగా.. అవార్డుకు ఎంపికైన ఆయనను విద్యాశాఖాధికారి పంపన లక్ష్మణ్ ప్రవీణ్, ఉపాధ్యాయులు అభినందించారు.

ర్యాలీలకు అనుమతి తప్పనిసరి

అమలాపురం టౌన్: అమలాపురం పోలీస్ సబ్ డివిజన్‌లో ఈ నెలాఖరు వరకూ సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుందని డీఎస్పీ టీఎస్ఆర్‌కే ప్రసాద్ తెలిపారు. ముందస్తు అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ర్యాలీలు, ఊరేగింపులు వంటివి నిర్వహించకూడదని స్పష్టం చేశారు. అలాంటి కార్యకలాపాలు జరపాలంటే ముందుగా అమలాపురం డీఎస్పీ నుంచి అనుమతి విధిగా పొందాలన్నారు. గణపతి ఉత్సవాల ఊరేగింపులు, నిమజ్జనోత్సవాలను దృష్టిలో పెట్టుకుని పోలీసులు ఈ ఆంక్షలు విధించారు. అమలాపురం పట్టణం, అమలాపురం రూరల్, అల్లవరం, ఉప్పలగుప్తం, ముమ్మిడివరం, కాట్రేనికోన, ఐ.పోలవరం పోలీస్ స్టేషన్ల పరిధిలో అమలువుతుందన్నారు.

నిమజ్జనాల్లో డీజేలకు అనుమతి లేదు

అమలాపురం టౌన్: గణపతి విగ్రహాల నిమజ్జనోత్సవాల్లో డీజేలకు అనుమతి లేదని పట్టణ సీఐ పి.వీరబాబు స్పష్టం చేశారు. ఒక వేళ నిషేధాజ్ఞలు ఉల్లంఘించి డీజేలు పెడితే, వాటిని తక్షణమే సీజ్ చేస్తామని హెచ్చరించారు. పట్టణంలోని పలు వినాయక మండపాల కమిటీల ప్రతినిధులతో మంగళవారం సాయంత్రం సీఐ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. పట్టణ ఎస్సై ఎస్ఆర్ కిశోర్‌బాబు పాల్గొన్నారు.



అమలాపురం హైస్కూల్ సెంటర్‌లో వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ సూర్యనారాయణరావు, కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీకాంత్



ముమ్మిడివరంలో వైఎస్సార్ వర్ధంతిలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ కుమార్ తదితరులు



కోడూరుపాడు సెంటర్‌లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న కో ఆర్డినేటర్ శ్రీకాంత్, ఎమ్మెల్సీ ఇజ్రాయిల్, మాజీ ఎంపీ అనురాధ

రాజన్న స్మరణలో..

- సంక్షేమ సారథి వైఎస్సార్
- పేదల గుండెల్లో చిరస్మరణీయుడు
- స్మరించుకున్న ప్రజలు, నాయకులు
- వర్ధంతి సందర్భంగా వాడవాడలా నివాళి



ఉప్పలగుప్తంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న పార్టీ నాయకులు

అమలాపురం టౌన్: పేదల పెన్నిధి, సంక్షేమ సారథి, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డికి అమలాపురం, ముమ్మిడివరం నియోజకవర్గాల ప్రజలు, నాయకులు నివాళులర్పించారు. మంగళవారం ఆయన వర్ధంతిని పురస్కరించుకుని విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేశారు. ఆయన చేసిన సేవలను, ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గుర్తుతెచ్చుకున్నారు. అమలాపురం హైస్కూల్ సెంటర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి ఎమ్మెల్సీలు కుడుపూడి సూర్యనారాయణరావు, బొమ్మి ఇజ్రాయిల్, నియోజకవర్గ వైఎస్సార్ సీపీ కో ఆర్డినేటర్ డాక్టర్ పినిపే శ్రీకాంత్ పూలమాలలు వేసి, నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ ప్రజా రంజక పాలనతో ప్రజల సంక్షేమాన్ని కాంక్షించిన రాజన్న.. చరిత్రలో సంక్షేమ ప్రదాతగా నిలిచారన్నారు. అనంతరం అమలాపురం ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంచిపెట్టారు. స్థానిక హరి మనో వికాస కేంద్రాన్ని సందర్శించి అక్కడి మానసిక దివ్యాంగ పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు. పట్టణ పార్టీ అధ్యక్షుడు సంసాని బులినాని అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ రెడ్డి సత్య నాగేంద్రమణి, వైస్ చైర్మన్ తిక్కిరెడ్డి వెంకటేష్, ఎంపీపీ కుడుపూడి భాగ్యలక్ష్మి, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాసరావు, పార్టీ మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్ ఖాదర్, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సూదా గణపతి, సెంట్రల్ డెల్టా బోర్డు మాజీ చైర్మన్ కుడుపూడి బాబు, మున్సిపల్ కౌన్సిలర్లు గొవ్వాల రాజేష్, నాగారపు వెంకటేశ్వరరావు, చిత్రపు రామకృష్ణ, కట్టోజు సన్నయ్య దాసు, నాయకులు ఉంద్రు వెంకటేష్, సుంకర సుధ, విత్తనాల మూర్తి, గోపి రమేష్, కల్వకొలను బాబీ, ఈతకోట శ్రావణ్ కుమార్ పాల్గొన్నారు.

చిరస్మరణీయులు

అల్లవరం: దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ పేదల హృదయాల్లో చిరస్మరణీయులుగా నిలిచారని వైఎస్సార్ సీపీ కో ఆర్డినేటర్ పినిపే శ్రీకాంత్ అన్నారు. కోడూరుపాడులో వైఎస్సార్ విగ్రహానికి శ్రీకాంత్, ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్, మాజీ ఎంపీ చింతా అనురాధ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎంపీపీ ఇళ్ల శేషగిరిరావు, జెడ్పీటీసీ కొనుకు గౌతమి, పార్టీ మండల అధ్యక్షులు కొనుకు బాపూజీ, నాయకులు నాతి శ్రీనివాసరావు, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి చింతా రామకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి వాసంశెట్టి నరసింహరావు, సర్పంచ్‌లు రాకాపు విజయలక్ష్మి, బడ్రే సీతారత్నం, ఎంపీటీసీలు పులుసుగంటి రాజేశ్వరి, గుబ్బల కుంచే బుల్లియ్య, జొన్నాడ శ్రీదుర్గ, ఎంపీటీసీ సభ్యులు పెట్టా అప్పారావు, కొంకి ఏడుకొండలు, రాష్ట్ర కార్యదర్శి బొడ్డు బుజ్జి, ఆయా విభాగాల జిల్లా అధ్యక్షులు చీకట్ల కిషోర్, వంగా గిరిజా కుమారి, కార్యదర్శులు దంగేటి దొరబాబు, పొగాకు శ్రీను, ఆయా విభాగాల మండల అధ్యక్షులు పోతుమూడి కొండబాబు, యనమదల పల్లంరాజు, ప్రధాన కార్యదర్శి పినిపే జయరాజు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి ప్రదాత

ఐ.పోలవరం: అభివృద్ధి, సంక్షేమాలను రెండు కళ్లగా చూపిన ఘనత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డికే దక్కుతుందని వైఎస్సార్ సీపీ నాయకులు పేర్కొన్నారు. మండలంలోని 14 గ్రామాల్లో వైఎస్సార్ వర్ధంతిని నిర్వహించారు. జాతీయ రహదారిలో పాతయింజరం, జి.వేమవరం మార్కెట్ సెంటర్, ఎదుర్లంక పంచాయతీ సమీపంలోని విగ్రహాలకు పుష్పాంజలి ఘటించారు. పాతయింజరం పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న విగ్రహానికి జెడ్పీటీసీ ముదునూరి సతీష్ రాజు, ఎంపీపీ మోర్త రాణి, మిరియం జ్యోతి, పార్టీ మండల కన్వీనర్ పిన్నంరాజు వెంకటపతి రాజు, సఖిలే వెంకటేశ్వరరావు, రాఘవులు, కొండేపూడి కృపావరప్రసాద్, కాటం సత్తిరాజు తదితరులు పూలమాలలు వేశారు. పక్కనే ఉన్న పార్టీ సీనియర్ నాయకుడు భూపతిరాజు సుదర్శనబాబు నిలువెత్తు విగ్రహానికి నాయకులు నివాళులర్పించారు. కేశనకుర్రు పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ పిన్నంరాజు వెంకటపతిరాజు, ఇందుకూరి రంగరాజు, మోకా రవి, ఐ.పోలవరంలో సర్పంచ్ దంతులూరి రాఘవరాజు, విత్తనాల శ్రీనివాసరావు, మురమళ్లలో సర్పంచ్‌లు కాశే రాజుబాబు, సుంకర నాగబాబు, పెన్మత్స వాసురాజు నివాళులర్పించారు. టి.కొత్తపల్లి, తిళ్లకుప్ప, పాతయింజరం, జి.మూలపొలం తదితర గ్రామాల్లో కార్యక్రమాలు జరిగాయి.

మహిళలకు చీరల పంపిణీ

తాళ్లరేవు: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డికి తాళ్లరేవు మండలంలో నివాళులర్పించారు. స్థానిక చెరువుగట్టు, సంతపేట సెంటర్లలోని వైఎస్సార్ విగ్రహాలకు వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ మండల అధ్యక్షుడు కాదా గోవింద కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకుడు చింతలపాటి శ్రీనివాసరాజు, జెడ్పీటీసీ సభ్యుడు దొమ్మేటి శామ్యూల్ సాగర్, పార్టీ రాష్ట్ర యువజన విభాగం అధికార ప్రతినిధి వుంగరాల సంతోష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అనంతరం సుమారు వంద మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు.

- ఇంజరం పంచాయతీలో వైఎస్సార్ విగ్రహానికి చింతలపాటి శ్రీనివాసరాజు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో సర్పంచ్‌లు ముద్దన వెంకట శివరామప్రసాద్, పెయ్యల మంగేష్, పంపన రామకృష్ణ, వెంటపల్లి నూకరాజు, పినపోతు చినకామేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు పోతుల రత్నకుమారి, కోరుకొండ కిరణ్‌కుమారి, మోర్త భీమాబాయి, గుత్తుల శ్రీను, కాదా శ్రీనివాస్, నాయకులు వీర మోహన్, కాశి లక్ష్మణస్వామి, వుంగరాల లక్ష్మణరావు, మట్టపర్తి లోవరాజు, రెడ్డి సతీష్ పాల్గొన్నారు.

బాబ్జీ, మాకే కృష్ణమూర్తి, పల్లి జేమ్స్, నాయకులు తిక్కా ప్రసాదు, కాండ్రేగుల జవహర్, పరమట శ్రీను, దొమ్మేటి శ్యాంప్రకాష్, శ్రీరామ్ పాల్గొన్నారు.

ఊరూరా నివాళి

ఉప్పలగుప్తం: మండలంలోని ఉప్పలగుప్తం, గోపవరం, వాడపర్రు, ఎస్.కొత్తపల్లి గ్రామాల్లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని ఆయన అభిమానులు, వైఎస్సార్‌సీపీ నాయకులు నిర్వహించారు. ఉప్పలగుప్తంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు బద్రి బాబ్జీ అధ్యక్షతన రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేశారు. జెడ్పీటీసీ సభ్యుడు గెద్దం సంపదరావు, సర్పంచ్‌లు కడిమి చిన్నవరాజు, యర్రంశెట్టి రామచంద్రరావు, కోలా బాబ్జీ, చెల్లి భాగ్యలక్ష్మి, బొంతు సత్య శ్రీనివాస్ పాల్గొన్నారు.

అర్హులందరికీ పథకాలు

కాట్రేనికోన: అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందించిన రాజన్న.. పేదల పాలిట పెన్నిధిగా నిలిచారని ఎంపీపీ కోలాటి సత్యవతి అన్నారు. కాట్రేనికోన, కందికుప్ప, పల్లంకుర్రు, పి.లక్ష్మీవాడల్లో సర్పంచ్ గంటి వెంకట సుధాకర్, చల్లగల వెంకటలక్ష్మి, నాతి సత్యనారాయణ, వంకా ఏడు కొండలు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ నల్లా నరసింహమూర్తి ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి నిర్వహించారు. ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించారు.

సేవలు చిరస్మరణీయం

ముమ్మిడివరం: దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి పేదలకు చేసిన సేవలు చిరస్మరణీయమని మాజీ ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్ కుమార్ అన్నారు. ముమ్మిడివరంలోని పోలమ్మ చెరువుగట్టు వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి సతీష్ కుమార్‌తో పాటు పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పితాని బాలకృష్ణ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ కమిడి ప్రవీణ్ కుమార్, జెడ్పీటీసీ సభ్యుడు కుడుపూడి శంకర్రావు, పెయ్యల చిట్టిబాబు, కాశి బాల మునికుమారి, జగతా బాబ్జీ,

వాడవాడలా..

అమలాపురం రూరల్: వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా అమలాపురం రూరల్ మండలంలో ఆయన విగ్రహాలకు, చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించారు. సమనస గ్రామంలో అమలాపురం మండల కోఆప్షన్ సభ్యుడు మొసలి స్వర్ణన్ రాజు, మాజీ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ కరెళ్ల రమేష్ బాబు, నాయకులు మామిళ్లపల్లి ఫణికుమార్, పోద్దోకు కొండయ్య తదితరులు నివాళులర్పించారు. నడిపూడిలో సర్పంచ్ చెల్లుబోయిన నాని, ఏఎంసీ మాజీ చైర్మన్ బొక్కా ఆదినారాయణ, నాయకులు కుంపట్ల శ్రీనివాసరావు రాయుడు బాల, రంకిరెడ్డి సాంబస్వామి, పరంశెట్టి శ్రీను, బైరిశెట్టి సుబ్రహ్మణ్యం, కుడిపూడి నరేష్ బాబు, జంగా రామారావు నక్క రాజు పాల్గొన్నారు. అమలాపురం ఈదరపల్లిలోని హరి వికాస కేంద్రంలో వైఎస్సార్ సీపీ జిల్లా దివ్యాంగుల విభాగం అధ్యక్షుడు కాశి వెంకట రమణ ఆధ్వర్యంలో దివ్యాంగులకు పండ్లు, బిస్కెట్లు అందించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ కో ఆర్డినేటర్ పినిపే శ్రీకాంత్, మండల అధ్యక్షుడు గుత్తుల చిరంజీవిరావు పాల్గొన్నారు.

యానాంలో..

యానాం: వైఎస్సార్ వర్ధంతిని సమాచారశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. బొటానికల్ గార్డెన్స్ ఎదురుగా ఉన్న ఆయన విగ్రహానికి ఇన్‌చార్జి ఆర్ఏవో పీడబ్ల్యూడీ ఈఈ కాళ్ల నాగరాజు, సీఐ అడలరసన్, ఎస్సై శేరు నూకరాజు తదితరులు పూలమాలలు వేశారు. వారు మాట్లాడుతూ యానాం ప్రజల దాహార్తిని తీర్చేందుకు 55 ఎకరాల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భూములను ఇచ్చిన ఘనత రాజశేఖరరెడ్డికే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో పీఆర్ఏవో కొల్లు ప్రసాద్ పాల్గొన్నారు.



పాతయింజరంలో నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు



పల్లంకుర్రులో నివాళులర్పిస్తున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు



తాళ్లరేవు చెరువుగట్టు సెంటర్‌లో..



నడిపూడిలో..



ఈదరపల్లిలోని హరి వికాస కేంద్రంలో దివ్యాంగులకు పండ్లు పంపిణీ చేస్తున్న వెంకటరమణ తదితరులు

పవర్ లిఫ్టింగ్‌లో క్రీడాకారుల ప్రతిభ



విజేతలతో జిల్లా ఒలింపిక్, పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ల ప్రతినిధులు

అమలాపురం టౌన్: ఉభయ గోదావరి జిల్లాల పవర్ లిఫ్టింగ్ పోటీల్లో అమలాపురం హెల్త్ అండ్ ఫిట్‌నెస్ జిమ్ క్రీడాకారులు ప్రతిభ చూపారని ఆ జిమ్ కోచ్ డాక్టర్ కంకిపాటి వెంకటేశ్వరరావు తెలిపారు. స్పోర్ట్స్ డే సందర్భంగా జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఆఫీసర్స్ రిక్రియేషన్ క్లబ్ గత నెల 29న ఈ పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షుడు గారపాటి చంద్రశేఖర్ అధ్యక్షతన జిమ్‌లో మంగళవారం జరిగిన అభినందన సభలో విజేతలను ప్రశంచారు. ముఖ్య అతిథిగా జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ కార్యనిర్వాహక కార్యదర్శి పప్పుల శ్రీరామచంద్రమూర్తి హాజరయ్యారు. అమలాపురానికి చెందిన అంతర్జాతీయ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు రంకిరెడ్డి సాత్విక్ సాయిరాజ్‌ను ఆదర్శంగా తీసుకుని క్రీడా ప్రతిభను ప్రదర్శిస్తున్న పవర్ లిఫ్టర్లను ఆయన అభినందించారు. స్ట్రాంగ్ మాస్టర్ రన్నర్‌గా బి.అప్పన్న, స్ట్రాంగ్ వుమన్ రన్నర్‌గా వై.ఇందిరతో పాటు పలు కేటగిరిల్లో పది మంది జిమ్ పవర్ లిఫ్టర్లు విజేతలుగా నిలిచారు. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ దొమ్మేటి వెంకట రమణ, కోచ్ మట్టపర్తి సముద్రం, దివ్య తేజ విద్యానికేతన్ కరస్పాండెంట్ ముమ్మిడి ప్రతాప్ పాల్గొన్నారు.

శామ్యూల్ సాగర్‌కు అభినందనలు



శామ్యూల్ సాగర్‌ను సత్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

తాళ్లరేవు: వైఎస్సార్ సీపీ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన దొమ్మేటి శామ్యూల్ సాగర్‌ను మంగళవారం పలువురు అభినందించారు. స్థానిక క్రేం కాంపౌండ్‌లోని ఆయన స్వగృహంలో చింతలపాటి శ్రీనివాసరాజు, కాదా గోవింద కుమార్, బి.వీర మోహన్, కొపనాతి నాగరాజు, కోరుకొండ కిరణ్ కుమారి, కొటికెలపూడి చందు, వేగేశ్న రమేష్‌రాజు, చిట్టూరి చలపతి, నందికోళ్ల శ్రీమన్నారాయణ, పెయ్యల కొండబాబు, కాకర్లపూడి కృష్ణంరాజు, అమలాపురపు రాజు, రేకాడి వెంకటేశ్వర్లు, కొక్కిలిగడ్డ లోకేష్, కట్టా దుర్గారావు, పెయ్యల శ్రీనివాస్, శ్రీకాంత్, హేమసుందర్, గునిపే విష్ణు, శ్రీనివాస్, కామేశ్వరరావు తదితరులు కలిశారు. దుశ్శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించి అభినందించారు.

పైపులైన్ ఏర్పాటుపై అభ్యంతరం



రోడ్డును తవ్వి పైపులైన్ ఏర్పాటు చేస్తున్న సిబ్బంది

అమలాపురం రూరల్: ఈదరపల్లి పంచాయతీలో ఒక్కరి కోసం రోడ్డు పగలగొట్టి పైపులైన్ పనులు చేస్తున్నారంటూ గ్రామస్తులు మంగళవారం అధికారులకు ఫిర్యాదు చేశారు. పంచాయతీలో నిధులు లేవంటూ ఈ పనులు ఎలా చేస్తారని ప్రశ్నించారు. పారిశుధ్య కార్మికులకు మూడు నెలలుగా జీతాలు ఇవ్వడం లేదని, కానీ ఒక వ్యక్తి కోసం పైపులైన్ పనులు చేస్తున్నారన్నారు. దీనిపై ఎంపీటీసీ అడపా సత్తిబాబు.. అధికారులను ప్రశ్నించగా సమాధానం చెప్పలేదన్నారు.

అన్నసమారాధనలు



అమలాపురం షరాబుల పందిరిలో అన్నప్రసాదం స్వీకరిస్తున్న ప్రజలు

అమలాపురం టౌన్: స్థానిక ముమ్మిడివరం గేటు సెంటర్‌లోని ఆది గణపతి వర్తక సంఘం (బులియన్ అసోసియేషన్) ఆధ్వర్యంలో జరుగుతున్న వినాయక ఉత్సవాల సందర్భంగా షరాబుల పందిరిలో మంగళవారం మధ్యాహ్నం భారీ అన్నసమారాధన నిర్వహించారు. బులియన్ అసోసియేషన్ అధ్యక్షుడు మేడిచర్ల త్రిమూర్తులు, మాజీ అధ్యక్షుడు చింతలపూడి సత్తిబాబు, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు బోణం సత్య వరప్రసాద్ తదితరుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

- స్థానిక గడియారం స్తంభం సెంటర్‌లోని శ్రీలక్ష్మీ గణపతి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన చలువ పందిరిలో కోనసీమ కిరాణా వర్తక సంఘం ఆధ్వర్యంలో అన్నసమారాధన జరిపారు. అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు తదితర ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. పట్టణంలోని పలు వినాయక ఉత్సవాల పందిళ్లలో దాతల సహకారంతో అన్నవితరణ చేశారు.

మునిస్వామికి దళిత సంఘాల సత్కారం



సత్కార సభలో మాట్లాడుతున్న మునిస్వామి

యానాం: యానాం రీజినల్ అడ్మినిస్ట్రేటర్‌గా విధులు నిర్వహించి పుదుచ్చేరి సమాచారశాఖ డైరెక్టర్‌గా బదిలీపై వెళుతున్న మునిస్వామిని పలు దళిత సంఘాలు ఘనంగా సత్కరించాయి. అంబేడ్కర్ నగర్‌లోని బుద్ధ పార్కులో దళిత సాహిత్య అకాడమీ దక్షిణ భారత శాఖ అధ్యక్షుడు, సివిల్ రైట్స్ సొసైటీ అధ్యక్షుడు పొనుగుమట్ల విష్ణుమూర్తి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విశ్రాంత ఆర్ఏవో గిడ్డి బలరామ్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో దళితులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి మునిస్వామి విశేష కృషి చేశారు.

కొనసాగుతున్న మున్సిపల్ సిబ్బంది ఆందోళన



నిరసన తెలుపుతున్న మున్సిపల్ సిబ్బంది

యానాం: బకాయి వేతనాలు, ఏడవ వేతన సంఘ సిఫారసులు అమలు చేయాలనే డిమాండ్లతో పుదుచ్చేరి జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు యానాం మున్సిపల్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న మున్సిపల్ సిబ్బంది నిరసన మంగళవారానికి 9వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా స్థానిక నాయకుడు తోటరాజు.. ఆందోళన కారులకు శిబిరం వద్ద భోజనాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పలువురు ఉద్యోగ సంఘ నాయకులు పాల్గొన్నారు.

దేవస్థానం భూముల ఆక్రమణపై విచారణ

ఐ.పోలవరం: గుత్తెనదీవి గ్రామంలోని ఆంజనేయస్వామి, రాజేశ్వరస్వామి వారి దేవస్థానం భూముల ఆక్రమణ, కార్యనిర్వహణాధికారిపై వచ్చిన ఫిర్యాదులపై మంగళవారం దేవదాయశాఖ అధికారులు విచారణ చేపట్టారు. ఈ విచారణలో ఈవోతో పాటు సిబ్బంది చేసిన తప్పిదాలను గుర్తించారు. కాగా.. ఆలయాల్లో జరుగుతున్న భూఆక్రమణలు, ఈవో విధుల నిర్వహణలో వైఫల్యంపై గత నెల 25న గ్రామస్తులు.. కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్‌కు ఫిర్యాదు చేశారు. కనీసం ఆలయంలో దీప ధూప నైవేద్యాలకు నిధులు ఇవ్వడం లేదని పేర్కొన్నారు. దీనిపై స్పందించిన కలెక్టర్ విచారణ చేయాల్సిందిగా జిల్లా దేవదాయశాఖ సహాయ కమిషనర్‌ను ఆదేశించారు. ఆ మేరకు దేవదాయశాఖ అధికారులు ఆలయ ప్రాంగణంలో కార్యనిర్వహణాధికారి, గ్రామస్తులను విచారించారు. విచారణకు వచ్చిన అధికారుల ముందు స్థానిక దేవదాయశాఖ అధికారులపై గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం గ్రామస్తులతో కలిసి ఆక్రమణ బారిన పడిన భూములను పరిశీలించిన విచారణాధికారులు.. నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని వారు తెలిపారు.

వరద తగ్గినా వీడని ముంపు



పొగాకులంకలో నీట మునిగిన కూరగాయల పంటలు

ఐ.పోలవరం: వరదతో పరవళ్లు తొక్కిన గోదావరి క్రమంగా శాంతిస్తోంది. ధవళేశ్వరం బ్యారేజీ వద్ద నీటి ఉధృతి తగ్గుతోంది. అయినా జిల్లాలోని పలు లంక గ్రామాలను పూర్తిస్థాయిలో వరద వీడలేదు. ఇప్పటికీ లోతట్టు ప్రాంతాల్లోని లంక గ్రామాల్లోని తోటలు, రోడ్లు ముంపులోనే ఉన్నాయి. ధవళేశ్వరం బ్యారేజీ నుంచి ఉదయం ఆరు గంటలకు 11,16,464 క్యూసెక్కుల జలాలను దిగువకు విడుదల చేశారు. ఇది సాయంత్రం ఆరు గంటల సమయానికి 9,47,047 క్యూసెక్కులకు తగ్గింది. వరద తగ్గడంతో మధ్యాహ్నం 3.47 గంటలకు ధవళేశ్వరం బ్యారేజీ వద్ద మొదటి ప్రమాద హెచ్చరికలను వెనక్కు తీసుకున్నారు. బ్యారేజీ దిగువన పి.గన్నవరం, మామిడికుదురు, అయినవిల్లి, ఐ.పోలవరం, ముమ్మిడివరం, కాట్రేనికోన, అల్లవరం, సఖినేటిపల్లి మండలాల్లో వరద రెండు అడుగుల మేర తగ్గింది.

పోరాటానికి సిద్ధం కావాలి

యానాం: ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా జరిగే శాంతియుత పోరాటానికి యానాం పరిసర ప్రాంతాల మాలలు సిద్ధం కావాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ రత్నాకర్ అన్నారు. ఆయన మంగళవారం యానాం ప్రెస్‌క్లబ్‌లో విలేకరులతో మాట్లాడారు. దళితుల ఐక్యతను దెబ్బతీసేందుకే వర్గీకరణ అనే అతి పెద్ద రాజకీయ కుట్ర చేశారని ఆరోపించారు.